వంచక సమాజం

ఆరోక పెద్ద సేవాసంస్థ. ఏడెనిమిది పెద్ద పెద్ద భవనాలు దుసికి పద్ధతితో నిర్మించబడి ఉన్నాయి భవనాలకు చుట్టూఉన్న తోటలో పూల మొక్కలు, పోతున్న అతిథులకు స్వాగతం పలుకుతున్నాయి. పొంచెను వెదజల్లుతున్న నీరు చూడ ముచ్చటగా ఉంది.

ఆరోజు ఆ భవనాలన్నీ ఎంతో అందంగా అలంకరించబడి ఉన్నాయి రంగు రంగు తోరణాలు రంగుదీపాలు కండు మిరిమిట్లు గొల్పుతున్నాయి. రకరకాల మనుషులు హడావిడిగా అటూఇటూతిరుగుతున్నారు ఏదోసభ ఏర్పాటు చేసినందు వల్లకాబోలు ఆనమాంజం పెద్దలు ఆశ్చర్య క్రమంలో మునిగి ఉన్నారు

సభా ప్రారంభానికి ముందు అనుకొన్న విధంగా ఆనమాజ ఆధ్వర్యాన నడుపబడుతున్న స్కూలు విద్యార్థులకు పాలు అల్పాహారం పంచబడుతోంది విద్యార్థులు వరుసగా నిలబడి పాలు పోయించుకుని అటుగా వెళ్ళివక్కనున్న గదిలో టిఫెన్ తీసుకుంటున్నారు. చిన్న బాబు తింటున్నారు పొరబోసే బాబు తమ పని సాగిస్తూనే ఉన్నారు. మరొక వెపు సభ ప్రారంభమయింది అధ్యక్షులు పీఠాన్నలంకరించి ఉపన్యాసం మొదలుపెట్టారు. ఇక్కడ పాలు పంచుతున్నారని తెలిసి, బీదజనం తండోపతండాలుగా వచ్చి పడింది వారి పిల్లలు కేకలు, తల్లుల ఆక్రందనలు తర్జనభర్జనగా విన్పిస్తున్నాయి సంఘ సభ్యులు ఆ జనాన్ని తరమలేక సతమత మవుతున్నారు ఉపన్యసిస్తున్న పెద్దలకు వీరి హృదయాక్రందన విన్పించడంలేదు.

పాలు పంచే బోటికి కొద్ది దూరంలో కూర్చుంది మంజుల అటుకేసే చూస్తూ ఇంతలో ఇద్దరు పిల్లలు పరిగెత్తుకుంటూ గూర్చాలను తప్పించుకొని అక్కడ కొచ్చారు

వారిబట్టలు చిరిగి ఉన్నాయి!
జుట్టు రేగి ఉంది
కళ్ళు జీరలు పడిఉన్నాయి!
బుగ్గలు లోతుకు పోయినయ్!
మొఖం వాడి పోయి ఉంది.

ఎన్నో రోజులనుండి ఆహారం లేనట్లు వారి డొక్కలు అంటుకు పోయిఉన్నాయి ఇద్దరి చేతుల్లోను, పగిలిపోయిన, చిల్లులుపడిన సత్తుగ్లాసులున్నాయి వారు ఆతంగా, నాలుకల చప్పరిస్తూ, గాజుకళ్ళతో వింతగాచూస్తూ గ్లాసులు ముందుకుచాచి పాలుపొయ్యమని అడిగారు పంచుతున్న పెద్దమనిషి వారిని కసిరికొట్టాడు అయినావారువినిపించుకొనకుండా మళ్ళీ మళ్ళీ అడుగుతున్నారు. దానితో ఆయనప్రక్కకు తోశాడు ఒక పిల్లవాణ్ణి

వాడ చేతిలోనిగ్లాసు ఎగిరి దూరంగా పడింది. అది మరికొన్ని పంపుసొంపులు సంపాదించుకుందా తోవుతో వాడు తెల్లబోయి చూస్తుండగానే రెండోవాడు బిక్కమొహంతో వాడిచెయ్యిపట్టుకుని దూరంగా లాగాడు ఇదంతా గమనిస్తున్న మంజుల కళ్ళలో నీళ్లు తిరిగాయి. అంతలోనే వారిని పోలిన మరొకఆమెలోనికివచ్చింది. ఆమె కళు దేనికో వెతుకు తున్నట్లున్నాయి ఆమెకు వయస్సుకూడా ఎక్కువఉన్నట్లు లేదు మొఖంలోనికళనుబట్టి బాగాబ్రతికిన దానిలాగే అన్పించింది కాని బీదరికం ముసలితనాన్ని బహుకరించినట్లున్నట్టంగా కన్పిస్తోంది తన పిల్లలను గుర్తుపట్టిన ఆమె ఆరవనారంబించింది

"బాబులూ: రండి! వచ్చేయండి! మన కిక్కడ బోటులేదు ఈనవనాగరిక సమాజంలో మనలాంటివాళ్ళకు చోటులేదు

కాని ఆ పిల్లలు విన్పించుకోకుండా ఇంతా దీనమైన చూపులతో పాలు పంచుతున్నాయనవైపు తాగుతున్న పిల్లల వైపు గుర్రప్పగించి చూస్తున్నారు

"బతికి చెడినటుంది" అనుకుంది మంజుల ఆమెమాటలను ప్రవర్తనలనుబట్టి ఆవేదనతో జాలితో నిండిపోయింది మంజుల హృదయం వెంటనే "అమ్మా! ఇలారా" అనివిల్చింది

ఆమె పిల్లలను మళ్ళీ మళ్ళీపిలుస్తూ దగరికొచ్చి ఏమిటన్నట్లుచూసింది. ఎందుకలా పిలుస్తావు వాళ్ళను అడగనియ్యి అంది మంజుల

"వద్దమ్మా! వద్దు! మాలాంటి వారికి వాటి వాసనకూడా దక్కదు మా బ్రతుకులిలా తెలారి పోవల్సిందే" అంది ఆమె

ప్రపంచంలో ఎంతమంది బ్రతకడం లేదు! నీకెందుకంతలోత, నిరాశ బ్రతుకు మీద?

కారణం చెప్పమంటారా? నా జీవిత గాథచెప్పి మిమ్మల్ని కూడ బాధ పెట్టమంటారా? నాలాంటి అభాగినులు ఈ విశాల ప్రపంచంలోఎంతమంది ఉన్నారో. అయినా చెప్తానండి అంటూ చెప్పడం మొదలుపెట్టాడామె

* * *

పగలంతా నిప్పులు చిమ్మిన సూర్యుడు ఇక తలదాచుకుంటానంటు పశ్చిమాది వైపు పరుగులు పెడుతున్నాడు. నేను ముఖం కడుక్కుని జడవేసుకొని పరబూసిన కనకాంబరం పూలు కోసుకున్నాను సాయంత్రం కావస్తోంది ఆకాశంలో ఒక్కొక్కటి ప్రకాశించుకుంటున్నాయి ఇంటిలో బయట రిక్షా ఆగిన చప్పుడైంది బుట్ట అక్కడే పడేసి వెళ్ళి తలుపుతీసాను నాన్నగారు చేతి నంచేతో రిక్షా దిగారు.

ఆయన ముఖంలో సంతోషం వెలిగిపోతోంది

కళ్ళల్లో నూతన కాంతి కన్పిస్తోంది!

లోపలకుఅడుగు పెడుండగానే ఏమయిందండి! కుదిరినచేసా! అంటూ అమ్మ ఆశ్చర్యవర్షం కురిపించింది ఆతురుతతో నాన్న చేతిలోని సంచి అందుకుంటూ

'కాలం కలిసివస్తే కాక ఏమవుతుంది! ముసిముసినవ్వులు నవ్వుతూ నాన్నలోనికి దారితీశారు.

"త్వరగా చెప్పండి! నాన్నకు!" అంది అమ్మ

అమ్మ తొందరకు నాకు నవ్వొచ్చింది ఒక వెపు పువ్వుల కోస్తూనే, మరో వైపు నాన్న ఏం చెపారోనని చెవికి వనికల్పించాను

నాన్నగారు నవ్వుతూ అబ్బాయి బుద్ధిమంతుడు. ఆ నిపాస్తులు లేకపోయినా చదువుకున్నవాడు కాబట్టి అమ్మాయిని సుఖపెట్టగలడు రేపు చూచుకోవడానికి వస్తారు ఆ తరువాత అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చు. అన్నారు

అమ్మ తృప్తిగా ఊపిరిపీల్చి, ప్రేమగా నా వెపుచూసింది అంతవరకూ అదే చూస్తున్న నేను ప్రక్కకు తిరిగి టక్కున తలవంచుకున్నాను. మర్నాడు పెళ్ళి చూపులు ముగిసాయి కొద్దిరోజులకు పెళ్ళి జరిగింది ఆ తరువాత వారంరోజులకే అత్తవారింటికి వెళ్ళవలసి వచ్చినందుకు నేనెంతగానో నొచ్చుకున్నాను అమ్మా, నాన్న లాల బాధ పడ్డారు చిన్నప్పట్నించీ పెరిగిన ఆ ఇంటిని పదిలి పెట్టాలంటే నా మనసిష్ట పడలేదు కాని తప్పలేదు! తప్పదు!

అది శ్రీకి భగవంతుడిచ్చిన శాపమో! వరమో! ఎదోమరి!

* * *

కొత్త ఇల్లు, కొత్తవాతావరణం అత్త మామలు లేరు ఆయన ఆఫీసు నుండి ఇంటికి వచ్చే వరకూ ఒక్క దాన్నీ బిక్కు బిక్కుమని చూసూ కూర్చువేదాన్ని ప్రేమ పూర్వకంగా చూసుకొనేవారు ఆయన చూపే ప్రేమాభిమానాలకు నిజంగా జీవితమంతా పూలబాటే అనిపించిందా నమయంలో

కాలచక్రం గిర్రున ఎవ్వరి కోసం నే ఆగను 'అని నలాలు చేసూ ఆరుగుతోంది ఆరేళ్ళు గడిచాయి ఇద్దరు పిల్లలు కలిగారు వారిని పెద్ద చదువులు చదివించాలని గొప్ప వాళ్ళను చెయ్యాలని నా హృదయం ఆరాట పడని క్షణం లేదు మనిషికి తాననుకున్న వన్నీ జరిగితే ఇక దుఃఖ పడటం ఎందుకు! ఆ జీవిత మంతా నందన వనం కాదా! ఈ ఆరేళ్ళలోవారు బాలమారిపోయారు భ్రాతుకు అలవ్యంగా ఇంటికిరావడం, ఇంటివరిస్థితులు పటించుకోక పోవడం జరుగు తుండేది. ఏమని అడిగితే ఆఫీసులో పనులు అంటూ కసురుకునేవారు.

నా జీవితంలో కలలు పండి, బ్రతుకు సుఖమయ మౌతుందని ఆశించిన నాకు నిరాశే ఎదురయింది. రాత్రి తొమ్మిది గంటలైంది పిల్లలకు భోజనం పెట్టి పడకపై వాలి ఏదో ఆలోచిస్తున్నాను. అంతం లేని నా ఆలోచన ప్రవంతికి అడ్డు కట్టలు వేసే వారెవరు?

తలుపు తట్టిన చప్పుడైంది వెంటనే లేచి గొళ్ళెంతీశాను. ఎదురుగా సౌమ్యంగా ఉన్నవు తో వారునిల్చొని ఉన్నారు వారు అంత త్వరగా ఇంటికి రావడం ఈ మధ్యలో జరుగలేదు నేను ఆశ్చర్యం నుండి తేరుకొనే లోపల వారు కాళ్ళు కడుక్కొని. పీట వాల్చుకుని కూర్చున్నారు భోజనం పెట్టమని

'నునీతా' పిల్చారు

'ఆ' సంతోషంతో పొంగి పొయ్యాను.

ఎన్నాళ్ల తరువాతో పీజలు మోగినట్లయింది!

పూ కరింపుతో, తృప్తిగా అయన కళ్ళలోకి చూస్తూ వడ్డించ సాగాను

'నునీ'

'ఉ' మత్తుగా అన్నాను

'నన్నుక్షమించవూ?

చప్పున తలెత్తి చూశాను. దీనయైన చూపులు నన్ను కరగిస్తున్నాయి బాధతో హృదయం విలవిలాడింది భర్త ఎన్ని తప్పుల చేసినా గతాన్ని మరచి 'క్షమ' కోరినపు డు పూజనుండి స్త్రీ

నా కళ్ళచమర్చాయి

ఆ వయస్సులోనుండి అలాంటి మాటలింకెప్పుడూ అనకండి అయినా మీరేం తప్పు చేశారని ఇప్పుడు క్షమించమనడం; మృదువుగా అన్నాను

'ఛ: తప్పు కదూ ఏదవకు' అంటూ నా బుగలపై కారుతున్న వెచ్చనికన్నీటిని ఆప్యాయంగా తుడిచారు

అమితమైన ఆనందంతాని దుఃఖంగాని కలిగినపుడు కళ్లుచెమర్చడం ఎరిపాటేనేమో; భోజనంచెసిపడకపైకెళ్ళారు. నేను ఏదో నవల తిరగేస్తున్నారుతారు. నేను వంటగది వని పూరి చేసికొని వచ్చాను.

'నునీతా' ఇలా కూర్చో' అన్నారు. వెళ్ళి కూర్చున్నాను

'నీనొకటి అడుగుతాను ఇస్తావా'

ఓ ఒకటేమిటి, ఎన్నయినా ఇస్తాను' పరవశంతో అన్నాను "ఏం లేదు. బాల అర్జంటు పని తగిలింది నీ దగ్గరహారం ఇస్తావా? డబ్బున్నప్పుడుకొనుక్కోవచ్చు. అన్నారు నేలచూపులు చూస్తూ.

ఉన్నటువంటి బంగారు వస్తువులన్నీ పోయి అదొక్కటి మిగిలింది ఇక అది కూడ లేకపోతే ఒక్కక్షణంనామనస్సంగీకరించలేదు. ఖరీదైనకాలు వంటుకోవడం యుక మైనవనే కాని ఇన్నాళ్ళ నుండి వారి ప్రవర్తన అర్థంగాని పరిస్థితులోఉంది

ఇవ్వడమా? మానడమా?

అయినా ఎంత కష్ట పరిస్థితో ఏమిటో! ఒక్క విట్టూర్పు విడిచి తీసి ఇచ్చేశాను

దాన్ని తీసుకొని సంతోషంగా వారు 'ఇపుడే వస్తా' అంటూ వెళ్ళిపోయారు. ఆ వెళ్ళడం మళ్ళీ వారం రోజులకు గాని తిరిగి రాలేదు. బ్రతుకు గడవడమే దుర్భరమై పోయింది ఆ వారం ఎలా గడిపానో భగవంతునికె తెలుసు.

'ఏవండీ'

'ఏం'

'మీరిలా మాటి మాటికి మమ్మల్ని లావ విదివెళ్ళకండి'

'అలాగే'

'నిజంగా'

ఊ! నిజం! వెళ్ళనులే!

ఇలా ఒప్పందాలు జరిగాయి కాని మాట నిలబెట్ట కోవడం చాల కష్టమైనది అప్పుడప్పుడు వెళ్ళిపోవడం రోజులతరబడి జరగకపోవడం జరుగుతుండేది

'అమ్మా నాన్నెక్కడి' అన్న నా పిల్లలకు ఏమని జవాబు చెప్పను!

తల్లా కపటం ఎరుగని ఆ చిన్నారి హృదయాల్లో వాళు భరించలేని గాలి దుమారం ఎలా ఆవను?

ఒకరోజు ఉన్నట్టుండి మిట మధ్యాహ్నం ఆఫీసు నుండి ఇంటికి వచ్చారు భోజనం చెయ్యమంటున్నా వినివించుకోకుండా బట్టలు సర్దుకోవడం ప్రారంభించారు.

'ఏమయిందండి' ఆఫీసులేదా?' అడిగాను

ఎందుకు?

'నాకు లేదు'

'ఆ' ఆశ్చర్య పోయాను.

నూటికెనీ నినుకొని వారం రోజుల్లో వస్తా 'జాగ్రత్త! మన ఉరికెళున్నా అంటూ వెళ్లిపోయారు వారు

మరునటి రోజు తెల్లవారగనే లేచి కాలకృత్యాలు తీర్చుకొని వంట గదిలోకి వెళ్ళాను

ఏమీతోచడంలేదు!

రాత్రిభోజనం లేనందున కాబోలు నీరసం ఆవరించింది!

నిద్రలేనందువల్ల కళ్లు ఎర్రబడి మంటలుపుడుతున్నాయి బయట వాన్పప్పుడయింది.

ఉలుపుకొట్టిన శబ్దం వినివించింది

ఇంత ప్రొద్దున్నే ఎవరో!అనుకుంటూ తాడి కారు ఆపిల్లలను దుంపించింది. వారి చేతిలోని పదిరూపాయలనోటు రక్తపు మడుగులో స్నానంచేసోంది.

కన్నుమూసిన బాబును, అవిటివాడైన మరొక బాబునుచూసిన ఆ తల్లి అక్కడే మూర్ఛపోయింది.

ఈసంఘటనతో మంజులకు బాధఅధికమైంది "నేనే ఈహత్య చేసానేమో" అని వించిందామెకు. నేనే డబ్బు ఇవ్వకుండా ఉంచే వారు అక్కడికి వెళ్ళేవారు కాదు కదా!

ఆవేదనతో వ్యథతో కుమిలిపోయింది మంజుల

"అమ్మా ఆకలి" "బాబు" "పాల పొయ్యండి" అని ఆపిల్లలు ఏడుస్తున్నట్లని వింపసాగింది.

ఆ అక్రందన హృదయాన్ని చేదిస్తోంది

కళ్ళప్పగించి అలానేచూస్తూనిలబడింది మంజుల

* * *

మరునాడు సేవాసమాజంలో అడుగు పెట్టిన మంజుల అక్కడి సభ్యుల మాటలకు విన్తుపోయింది

"నిన్న మిల్కుబాటిల్స్ చాలా మిగిలిపోయాయంది అన్నీచెడిపోయాయి"అన్నారెవరో!

"ఆ, పోనీలెద్దూ! మనకొమ్మా ఏమిటి? ఈ సంభాషణ విన్న మంజులకు కళ్ళు తిరిగినట్లయింది.

రాత్రి జరిగిన సంఘటన గుర్తుకొచ్చి మనసు బాధతో మూలిగింది ఆ తరువాత ప్రక్కనున్న గదిలోకి వెళ్ళలేయింది కాని అక్కడున్నదుర్వాసన ఆమెనొక్క అడుగుకూడా ముందుకు వెయ్యనివ్వలేదు. లోపల చూడగానే మిగిలి చెడిపోయిన నిన్నటి పలహారం తాలూకు వస్తువులు ఉన్నాయి.

ఇదివరకు ఆమెకు కోపం అధికమైంది. రక్తం ఉడికి పోతోంది!

అనాధలనుద్ధరించడానికి ప్రజలను బాగుపరచడానికి అన్నవెపంతో వెలుస్తాయి ఈ సంఘాలు.

కాని, కాని.

ఇక్కడ జరుగుతున్నదేమిటి?

స్వార్థంకోసం పేరు గడించాలనే ఉబలాటంతో ఏర్పడ్డ ఈ సంఘాలు లోకంలో రోజుకొకటయినా గడ్డి మొక్కలా మొలుస్తున్నాయి

పాపం! ఆ పేదవారికి సహాయం చేయడానికి వీరికి చేతులు రాలేదు. కాని ఇదంతా ఏమిటి?

అలాంటి పేద ప్రజలకు విలువలేదు; అటువంటివారి బ్రతుకులంటే! వారి కుత్సిత ప్రపంచంనుండి బయటపడలేరు. ఇంకా అటువంటివారు ఎంతమంది లోకంలో బలి అవుతున్నారో!

ఆలోచనలతో సతమత మవుతూ నుండి పోయింది. మంజుల

అంతకంటే ఏం చెయ్యగలదు!

కథానిక

కుమారి పార్వతీదిసరోజ

తలుపు తెరిచాను. ఎదురుగా వారు వనిచేసే ఆఫీసు మేనేజరు, పోలిను కాన్‌స్టేబుల్ ఉన్నారు

నాకు గుండె ఆగినంత పనైంది

నోట మాటరాలేదు ఆశ్చర్యంతో చూస్తున్నాను.

"అమ్మా, వారున్నారా" సౌమ్యంగా అడిగారు మేనేజరు.

"లేదు"

ఎక్కడికెళ్ళారు

"ప్రక్కఊరికెళ్ళారు" అన్నాను

వాళ్ళు నమ్మినటులేదు.

"మీవారు ఆఫీస్‌లో రెండువేలు కాజేశారు అందుకని ఆయన్ని కష్టడిలోకి తీసుకుంటున్నాము లేరా ఇంట్లో! అంటూ కొద్దిగా కఠినస్వరంతో అన్నాడు కాన్‌స్టేబుల్

ఆ విషయం విన్న నేను తలెత్తలేక పోయాను

"సిగ్గుతో, అవమానంతో, బాధతో కృంగిపోయాను.

నిజంగానే ప్రక్కఊరి కెళ్ళారండి" అన్నాను

ఆతరువాత ఇంటినంతా సోదాచేశారు వారు ఇటో ఉంటేగా కనబడటానికి! ఆనాడేకాదు ఈనాటివరకూ వారి జాడే మాకు తెలియలేదు అప్పులవాళ్ళు ఉన్న ఇంటినీ వంచుకున్నారు వారనుల్లా

పిల్లలను చదివించదల్చుకున్న ఎలా! తండ్రి కేగతిలేనపుడు, ఇక వాటి మాటెందుకు!

వారి జీవితాలు నాశనమయ్యాయి

"విరబూయవలసిన మల్లెలు మొగ్గగా ఉన్నప్పుడే వాడిపోతే ఎలా ఆస్వాదించగలం వాటిసౌరభం!

భగవంతునికి కూడా నాపెన కక్షేనా! ఈ బాధలు ఎవరితో చెప్పుకోను!

కాల ప్రవాహంలో కొట్టుకు పోయిన నా తలితండ్రులకా? లేక నిలువ నీడ లేకుండా చేసిన సంఘానికా?

బందుపుల వెక్కిరింతలు. ఈ సదింపు మాటలు విని వారి వంచన పడి పుండే కంటే అడుక్క తినడమే మంచిదని వించిందా సమయంలో అనుభవం మీద!

బంధువులకు దూరంగా ఉన్న ఏ పదేశానికైనా పారిపోదామనివించింది. అంతే పిల్లలను తినికొని ఇక్కడ కొచ్చేశాను.

దారి దమెరుగని నా బ్రతుకులో దరిద్ర దేవత తాండవిస్తోంది! బాధలంటే తెలియని నా మనస్సుకు బాధలు మరిచిపోవడ మెలాగో తెలియడం లేదు.

పేద వారికి ప్రపంచంలో స్థానం లేదు! అడుక్కతినే వారికి అండ ఎవ్వరూ లేరు!

ఒక పూట తిండి దొరికితే, ఇంకోపూట ఉండదు!

'అమ్మా' ఆకలి అంటున్న పిల్లల రోదన వినివిని నా గుండెలు పగిలిపోతున్నాయి. ఆహారం కోసం మొఖం వాచిన నా పిల్లల్ని చూస్తుంటే కడుపు తరుక్కు పోతోంది ఎక్కడయినా ఉద్యోగం చూసుకోవాలనుకున్నా నాకు విద్యాగీత కూడా లేదు ఇక రోజు లెలాగడుస్తాయి!

మా బ్రతుకులిలాగే వెళ్ళదీస్తున్నాము అంటూ. ఆవేశంతో చెప్పుక పోతున్న ఆమె కంఠం జీరపోయింది అంతలోనే వారి ముందు నుండే వెళ్ళిపోయిన పాల వ్యాన్ చప్పుడుకు ఈ లోకంలో కొచ్చిందామె

ఆమె పిలలు దీనంగా వ్యాన్ వైపే చూస్తూ వచ్చారు వారి చేతులోని ఖాళీ గానులు వారిని వెక్కిరిస్తున్నాయి. వారిని చూసిన మంజుల హృదయం ద్రవించింది. వెంటనే వర్సు తీసి వది రూపాయలు ఇచ్చి 'అమ్మా! వారికేదయినా కొనిపెట్టు' అంది మంజుల

ఆమె సంతోషంతో దాన్ని తీసుకుని రోడ్డుప్రక్కనున్న షాప్‌లో ఏదైనా కొందామని వెళుతోంది కాని ఆశలితో నక నకలాడుతున్న ఆమెపిల్లలు ఆ మె చేతి నుండి డబ్బులాక్కుని రోడ్డు దాటబోయారు.

అంతలోనే ఒక దొరబాబుగారి కొడుకు ఆపిల్లలను దుంపించింది. వారి చేతిలోని పదిరూపాయలనోటు రక్తపు మడుగులో స్నానంచేసోంది.

కన్నుమూసిన బాబును, అవిటివాడైన మరొక బాబునుచూసిన ఆ తల్లి అక్కడే మూర్ఛపోయింది.

ఈసంఘటనతో మంజులకు బాధఅధికమైంది "నేనే ఈహత్య చేసానేమో" అని వించిందామెకు. నేనే డబ్బు ఇవ్వకుండా ఉంచే వారు అక్కడికి వెళ్ళేవారు కాదు కదా!

ఆవేదనతో వ్యథతో కుమిలిపోయింది మంజుల

"అమ్మా ఆకలి" "బాబు" "పాల పొయ్యండి" అని ఆపిల్లలు ఏడుస్తున్నట్లని వింపసాగింది.

ఆ అక్రందన హృదయాన్ని చేదిస్తోంది

కళ్ళప్పగించి అలానేచూస్తూనిలబడింది మంజుల

* * *

మరునాడు సేవాసమాజంలో అడుగు పెట్టిన మంజుల అక్కడి సభ్యుల మాటలకు విన్తుపోయింది

"నిన్న మిల్కుబాటిల్స్ చాలా మిగిలిపోయాయంది అన్నీచెడిపోయాయి"అన్నారెవరో!

"ఆ, పోనీలెద్దూ! మనకొమ్మా ఏమిటి? ఈ సంభాషణ విన్న మంజులకు కళ్ళు తిరిగినట్లయింది.

రాత్రి జరిగిన సంఘటన గుర్తుకొచ్చి మనసు బాధతో మూలిగింది ఆ తరువాత ప్రక్కనున్న గదిలోకి వెళ్ళలేయింది కాని అక్కడున్నదుర్వాసన ఆమెనొక్క అడుగుకూడా ముందుకు వెయ్యనివ్వలేదు. లోపల చూడగానే మిగిలి చెడిపోయిన నిన్నటి పలహారం తాలూకు వస్తువులు ఉన్నాయి.

ఇదివరకు ఆమెకు కోపం అధికమైంది. రక్తం ఉడికి పోతోంది!

అనాధలనుద్ధరించడానికి ప్రజలను బాగుపరచడానికి అన్నవెపంతో వెలుస్తాయి ఈ సంఘాలు.

కాని, కాని.

ఇక్కడ జరుగుతున్నదేమిటి?

స్వార్థంకోసం పేరు గడించాలనే ఉబలాటంతో ఏర్పడ్డ ఈ సంఘాలు లోకంలో రోజుకొకటయినా గడ్డి మొక్కలా మొలుస్తున్నాయి

పాపం! ఆ పేదవారికి సహాయం చేయడానికి వీరికి చేతులు రాలేదు. కాని ఇదంతా ఏమిటి?

అలాంటి పేద ప్రజలకు విలువలేదు; అటువంటివారి బ్రతుకులంటే! వారి కుత్సిత ప్రపంచంనుండి బయటపడలేరు. ఇంకా అటువంటివారు ఎంతమంది లోకంలో బలి అవుతున్నారో!

ఆలోచనలతో సతమత మవుతూ నుండి పోయింది. మంజుల

అంతకంటే ఏం చెయ్యగలదు!

గృహబలం

(4వ పేజీ తరువాయి)

మీగృహానికి అతిథులు విచ్చేయటమూ మీరు వారిని ఎంతగానో ఆదరించి వారి మన్ననకు పాత్రులు కాగల్గటమూ సూచింపబడుతున్నాయి

మీరీవారమధ్యంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలాభాగం విజయవంతం కాగల్గుతాయి. ఉన్నతస్థాయిగల మీ మిత్రుల సహాయసహకారాలు మీకు లభిస్తాయి

మీఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నియగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. వారమధ్యంలో మీకు మంచి ధనలాభం సూచింపబడుతోంది

మీ ప్రశ్నకు జవాబు

1 వి అశోక్‌కుమార్ హైదరాబాద్:- ఆగస్టు15లోగా మీకు ఉద్యోగంరావచ్చు

2 జి అంబరనాథ్, నారాయణపేట:- తాత్కాలికంగా ఇబ్బందులు అందరికి వస్తాయి మీ విషయంలోనూ అంతే అందువల్ల మీరేమీ ఆందోళన చెందనవసరంలేదు

3 జె సరళాకుమారి, దానవల్లి - మీకు నవంబరులో వివాహం అవుతుంది

4 వి. గంగరాజంగు వ. నిజామాబాద్:- కొన్ని ఆటంకాలు తప్పకపోయినా మీకు ఉన్నత విద్య లభిస్తుంది

5 ఎన్. రామామూరి, హైదరాబాద్:- మీకు పైదరువులు ఉన్నాయి.

6 యం బి కాంతామణి హైదరాబాద్:- మీయిష్టప్రకారమే ఉద్యోగము లభిస్తుంది. వివాహమూ అవుతుంది

7. ఆర్. శివయ్య, హైదరాబాద్:- మీకు వ్యాపారమే లాభదాయకం అవుతుంది.

8. బి. భరత్‌భూషణ్, ఆర్మూర్:- అక్టోబరులో దొరకవచ్చు

లంసా
చాకొలెట్ టీ
* * *
లాసా
స్పెషల్ టీ
* * *
ఒకసారి ప్రయత్నించి రుచి చూడండి మళ్ళీ వదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మొజంజాహీమార్కెట్, హైదరాబాద్

31వ సంవత్సరం సర్వీసు
రావూస్ ట్యుటోరియల్స్
బ్యాంక్‌వీధి, హైదరాబాద్- 1. ఫోన్: 51577
వెంటనే చేరండి:
ఎమ్. ఎ. (ఇంగ్లీష్‌అండ్ ఎకనమిక్స్) వెంకటేశ్వర యూనివర్సిటి
బి ఎ బి కామ్: అన్ని సబ్జక్టులు:
బి ఎస్. సి కెమిస్ట్రీ (బాలికలకు మాత్రమే)
వి.యు.సి. (రెగ్యులర్) ఆర్ట్సు, కామర్స్ ఎస్ సి (బి ఆర్) (బాలికలకు మాత్రమే)
వి.యు.సి (సప్లిమెంటరీ) ఆర్ట్సు, కామర్స్: ఎస్ సి (బి ఆర్) అందరికి.
ఉస్మానియా మెట్రిక్యులేషన్: XI తరగతి ఉదయం సాయంత్రం
ఉస్మానియా మెట్రిక్యులేషన్ X తరగతి
వెంకటేశ్వర మెట్రిక్: X తరగతి (వయస్సు యోగ్యతల నియమంలేదు)
బాలికలకు విడితరగతులు
(Khan & Sons)

కడుపు సరిగ్గా లేదా?
వాయువు? కడుపులో ఆమ్లము?
గుండెల్లో మంట?
అజీర్ణము?



2 రెన్నీ నమలండి, సత్వరం కడుపులో హాయిగా వుంటుంది
mcm. ni 2 tl

ఒకటే సబ్బు-లాభాలు మూడు
నికో క్రిమినాశక సబ్బు
చర్మ సంరక్షణలలో
సబ్బు లన్నిటిలో
సాటి లేని మేటి

1 నికో చర్మ క్రిములను సంహరిస్తుంది
2 నికో చెడు వాసనలను అరికట్టుతుంది
3 నికో చర్మమును శుభ్రపరచి సురక్షిస్తుంది

చర్మమును ఆరోగ్యవంతంగా ఉంచుకొనుటకు, నికో సబ్బుతో ప్రతి రోజూ స్నానం చెయ్యండి. దాని యాంటి సెప్టిక్ గుణం గల నురుగు చర్మ క్రిములను సంహరిస్తుంది. నికో యొక్క ఔషధ గుణాలు చర్మంనుండి చెమట వాసనలను హరిస్తాయి. మీ చర్మ ఆరోగ్యం దినదినాభివృద్ధి చెందుతుంది.

నికోలో ఉన్న శక్తివంతమైన క్రిమినాశక పదార్థం చర్మ వ్యాధులను నిరోధించి, మీ చర్మమును తేజోవంతంగా, చైతన్యవంతంగా నిత్యనూతనంగా ఉంచుతుంది. చెమట పొక్కులు, మొటిమల నరికట్టి నికో మీ చర్మమును రక్షిస్తుంది. నికోతో ప్రతిరోజూ తల రుద్దుకుంటే, చుండు రాకుండా కాపాడుతుంది.

మీ చర్మపు ఆరోగ్యమును, లావణ్యమును రక్షించుకొనుటకు, మూడు విధముల లాభదాయకమైన నికో వాడటం నేడే ప్రారంభించండి.

TRIPLE ACTION
NEKO
The Original Germicidal Soap
PARKE-DAVIS



JAISONS 72 1el

వేంకటరామకవి కావ్యపరిశీలన

(శివ పేజీ తరువాయి)

ధరా విభూషవే
పోయెను లోకనోత్సవము! లోయెను
బ్రహ్మాయిశంబు పూరిగా
పోయెను లోక జైత్రుడగు పుష్పశరాసను
గర్వమెల్ల
ఆయత నేత్ర సీత చటులాగ్ని జొరంబ
డనంత లోపలన్.

పోయెను - పోయెను ఇత్యాదిగ నావృత్తియగుట రాముని దుఃఖాతిశయముం దెల్పును "హృదయం త్వివ జానాతి పీతియోగం పరస్పరం" నూటి మీదనే వారి జీవితములు నడచినవి సీత రామమయ జీవిత రాముడు సీతామయ జీవనుడు ఇందులకని విశేషణము లన్నియు ఉగదేక లావణ్యయైన సీత సౌందర్యాతిశయమును దెల్పునవే

తోటలో తిరుగాడు సీతమ్మ కవికి నొక్క క్షణములో కలకంఠివలె- హరిణివలె- హంసివలె-విద్యుల్లతిక వలె-చంద్రదళవలె సాక్షాత్కరించిన దృశ్యము మధురాతి మధురమైనది

గీ॥ ఆలవించెను మిగులపికాంగనయన
హరిణియనగ కనుంగొనహంసినాజ
రించె విద్యుల్లతిక నారహించె చంద్ర
లేఖయనగ వలించె నీలేమ శశిర.

కనులకు కట్టినట్లు వర్ణించుటలో కవి దందడేసిననచేయి శ్రీ రామచంద్రుడు ఈ శునకును దర్శికరేశునకును వర్ణింపదాని ఏవంవిధ తనూవిలాసమున లసించుచున్నాడు

సీ॥ కాంచనమాలికా కవిత ప్రభానుర
ముగ్ధ శిఖంత విభూషణుండు
సంధ్యా సమయ వికస్వర వినీలోత్పల
దళనిభ శ్యామల లలిత తనుఁడు
జలజకోమల పత్రనదృశ కర్ణాంత వి
శాల రక్తాంత లోచనయుగుండు
సామజ కలభహస్త ప్రతీకాశ. వి
శ్యాయత పీన భుజార్గళుండు

ఈ విధముగా ఈ నాటకము కథా సంవిధాన మందేమి కల్పన లందేమి కవనమందేమి యద్భుతమై, అద్వితమై యలరారుచున్నది మరొక్కసారి యీ నాటకమును గురించివివులముగ వివరించెదను.

(ఇంకా ఉంది)

బలంఆరోగ్యంపొందండి

ఆదునిక శాస్త్రీయ విద్యుత్పరికరముల సహాయముతో ఉచిత చికిత్స చేయబడును. ప్రఖ్యాతి గాంచిన గువ్వ రోగముల స్పెషలిస్టు డా॥ రాజా బలహీనతకు శక్తి హీనతకు శాస్త్రీయమైన చికిత్స చేయుదురు పెండ్లి ముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి

ముఖ్యమైన వ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము.
వేళలు: ఉదయము 8 నుండి రాత్రి 9-30
రాజా డిస్పెన్సరీ
కాచిగూడ, స్టేషనీరోడ్
ప్రభాత్‌టాకీస్‌వద్ద, హైదరాబాద్-27
ఫోన్: 52519
(Khan &